# దివ్యానుభవమూర్తులు



నీలంరాజు లక్ష్మీప్రసాద్

# దివ్యానుభవమూర్తులు

నీలంరాజు లక్ష్మీప్రసాద్

కూర్పరి : ఇంద్రకంటి వేంకటేశ్వర్లు

విద్యార్థిమిత్ర ప్రచురణలు

కర్నూలు

# దివ్యానుభవమూర్తులు

నీలంరాజు లక్ష్మీ ప్రసాద్
91/3 RT , విజయనగర కాలనీ, హైదరాబాద్ - 500 057
ఫోన్: 040-23346115

తొలి ముద్రణ : జనవరి 2015

సర్వహక్కులు : రచయితవి

ప్రతులు: 1000

మూల్యము : రూ.50/-

ప్రతులకు : 1. విద్యార్థి మిత్ర ప్రచురణలు
ఫ్రెండ్స్ బుక్‌డిపో,
షాప్ నెం: 14, పార్కురోడ్,
మున్సిపల్ బిల్డింగ్స్, కర్నూలు - 518 001
సెల్ : 9441373304

2. నవోదయ బుక్ హౌస్, ఆర్యసమాజ్ ఎదురుగా
కాచిగూడ, హైదరాబాద్ - 500 027,
ఫోన్:040-24652387

డి.టి.పి. : డి.దస్తగిరి, సెల్: 9293124826
కర్నూలు - 518002.

ముద్రణ : ఫ్రెండ్స్ ప్రింటర్స్ & బైండర్స్, కర్నూలు.
సెల్: 9440769009

# విషయ సూచిక

**శ్రీ అరవిందులు**

| | | |
|---|---|---|
| 1. | శ్రీ అరవిందులు | 001 |
| 2. | అరవిందుని ఆలోచనా ప్రవంతి | 029 |
| 3. | అరవిందుని సూక్తులు -1 | 031 |
| 4. | అరవిందుని సూక్తులు -2 | 033 |
| 5. | ‘భోగమూ, త్యాగమూ రెండూ అవసరమే’ | 035 |
| | **శ్రీ రామకృష్ణ పరమహంస** | |
| 6. | ఆత్మజ్ఞానం, భేదభావం | 039 |
| 7. | దేవుడి మత్తు | 042 |
| 7. | దైవ స్పృహ - లోక స్పృహ | 045 |
| 8. | అభిప్రాయాన్ని అనుసరించే దృష్టి | 047 |
| 9. | పాపకర్మలు | 050 |
| 10. | పవిత్ర స్థలాలు | 053 |
| 11. | భవిష్యత్ జ్ఞానులు | 055 |
| 12. | అంతేవాసులు | 058 |
| 13. | మరో ప్రపంచం | 061 |
| 14. | భేద భావమెరుగని శ్రీరామకృష్ణ | 064 |
| 15. | భక్తి బలం | 068 |
| 16. | మేధపై హృదయ విజయం | 075 |
| 17. | జ్ఞానపానం, గంగాస్నానం: ఏది ముఖ్యం? | 079 |
| 18. | మహేంద్రనాథ్ డైరీలు | 082 |
| 19. | ‘కిడ్నాపర్ టీచర్’ | 086 |
| 20. | పురుష ప్రకృతిలో స్త్రీ | 089 |
| | **స్వామి వివేకానంద** | |
| 21. | వేదాంతం శక్తిహీనుడికి కాదు | 092 |
| 22. | మతాతీతుడు వివేకానంద | 094 |
| 23. | గురు శిష్య ప్రేమ | 097 |

24. బాల్యంలో ఆధ్యాత్మికానుభూతి 100
25. వివేకానందుడి విప్లవ సరళి 103
26. వివేకానందుడి అసాధారణ మేధ 105
**నిసర్గదత్త మహారాజ్**
27. ధ్యానకళ 108
28. ప్రేమకు పట్టాభిషేకం 112
29. గృహమే కానీ కారాగృహం కాదు 114
30. ప్రజ్ఞావతరణ 116
31. ప్రేమ, జ్ఞానాల మధ్య జీవితం 118
32. ఏది ఒప్పు? ఏది తప్పు? 120
33. సావధానతే సమస్తం 122
34. గురువుకు సైతం పరీక్ష అవసరమా? 124
35. ఆత్మసాక్షాత్కార అనుభవం 126

# 1. శ్రీ అరవిందులు

*(మిలీనియం సందర్భంగా ఆకాశవాణి (విజయవాడ) 4 ఆదివారాల పాటు ప్రసారం చేసిన అరవిందుని గూర్చి ప్రసంగం)*

అరవిందఘోష్ తన యౌవనంలో బరోడా సంస్థానంలోని కళాశాలలో ఉద్యోగం చేస్తూ, రాజా వారికి ఆంతరంగిక కార్యదర్శిగా కూడా పనిచేస్తున్న కాలంలో ఒక రోజున ఒక చిన్న సంఘటన జరిగింది.

బరోడా నగరాన్ని ఆనుకొని వున్న ఓ చిన్న గ్రామంలో ఒక నిరుపేదరాలు పశువులపేడ పోగుచేసి, పిడకలు చేసుకొని, వాటిని అమ్ముకొని పొట్టపోసుకుంటూ బ్రతుకుతుండేది. ఓ తెల్లవారుఝామున యథావిధిగా పేడ పోగేసుకొని తట్ట బరువుగా వుంటం మూలాన, ఎవరైనా అటువస్తే వారి సహాయమర్థించడానికి ఎదురు చూస్తూ నుంచున్నది.

ఎవరో గుర్రం మీద మెల్లగా స్వారీ చేస్తూ అటురావడం చూచింది. ఆయన పక్కనే ఒక వ్యక్తి ఏవో కొన్ని కాగితాలు పట్టుకొని నడుస్తున్నాడు. ఆ మసక చీకట్లో వారెవరో తెలియక, "అన్నా, ఈ తట్ట బరువుగా వుంది, కాస్త నా తలమీదికి ఎత్తు బాబూ, పుణ్యం వుంటుంది" అన్నది. గుర్రం మీది వ్యక్తి, కిందికి దిగివచ్చి, తట్ట నామెతలమీదికెత్తాడు. "భగవంతుడు నిన్ను కాపాడుతాడులే బాబూ" అంటూ కదిలింది ఆ పేదరాలు. సహాయమందించిన పెద్దమనిషి తన చొక్కా జేబునుండి ఓ సిల్కు రుమాలు తీసి, చేతికంటిన పేడను తుడిచేసుకొని, రుమాలు అక్కడే వదిలేసి, గుర్రం వద్దకు తిరిగి వచ్చాడు. పక్కనే నడుస్తున్న వ్యక్తి తనలో తాను కొద్దిగా నవ్వుకున్నాడు.

గుర్రం మీది వ్యక్తి బరోడా మహారాజు సాయోజీరావు అని శ్రోతలు గ్రహించే వుంటారు. పక్కన నడుస్తున్నది ఆయన కార్యదర్శి శ్రీ అరవిందుడు. కార్యదర్శి మందహాసాన్ని గమనించిన రాజుగారు, గుర్రమెక్కబోతూ, " ఎందుకో ఆ చిరునవ్వు? బరోడా రాజు ముసిలమ్మ పేడతట్ట తలకెత్తడ మేమిటనా? లేక సిల్కు రుమాలును అక్కడే పారేసినందులకా?" అని అడిగాడు.

అరవిందుడు నిదానంగా "మహారాజుగారు తన ప్రజల భారాన్ని ఎత్తుతారా, దించుతారా?" అని మర్యాదపూర్వకంగానే తన సంశయాన్ని వెలిబుచ్చాడు. మాటల్లోని భావం గ్రహించాడు మహారాజు. గుర్రం నుండి మళ్ళీ దిగి, ఆ ముసిలమ్మ పూర్తిపేరు,

చిరునామా అడిగి కనుక్కొని, కార్యదర్శి అరవిందుని రాసుకోమన్నాడు. మర్నాడు ఆ మనిషిని దర్బారుకు పిలిపించారు. తన నేరమేమిటో తెలియక ఆమె భయకంపితురాలై దర్బారుకు వచ్చింది. ముందురోజున పేడతట్ట తన తలమీదికి ఎత్తిన దొర సాక్షాత్తూ మహారాజే అని గుర్తించేసరికి ఆమె భయం ఇనుమడించింది. కాని రాజుగారు వెండి పళ్లెరాలలో చీరెలు తెప్పించి ఆమెకు కానుకగా ఇప్పించేసరికి, ఆమె ఆనందాశ్చర్యాలలో మునిగిపోయింది. ఆమెకొక చిన్న ఇల్లు కట్టించి కొంత ధనసహాయం కూడా చేయమని ఆదేశాలిచ్చాడు సాయోజీరావు. దర్బారులోని అరవిందుని వంకకు తిరిగి, "ఇప్పుడు నే చేసిన పని బాగుందా?" అని అడిగాడు చిరునవ్వుతో.

" ఆహా, ఆమె మహారాజావారిని అన్నయ్యా అని సంబోధించింది. మరి చెల్లెలి దారిద్ర్యస్థితి అన్నగారికే అవమానం కానీ, ఆమెకు కాదు" అన్నాడు అరవిందుడు.

పధ్నాలుగేళ్ళ పాటు తన కౌమారం యావత్తూ ఇంగ్లాండులోని ఆంగ్లేయుల మధ్య గడిపినా, అధ్యయనం చేసినవన్నీ విదేశీ భాషలే అయినా, అరవిందుని ఆత్మ భారతీయమైనది, దానికుండే ప్రధానగుణం కరుణ: పేదవారికి ఏదో ఇంత సేవజేసి, మన ధర్మం మనం నేరవేర్చాం, అని సంతృప్తి పడడం కాకుండా, వారూ మనమూ ఒక దేశమాత కన్న బిడ్డలమే కాబట్టి, సాదర సోదరీ భావంతో వారిని అన్ని విధాలా ఉద్ధరించడం మన కర్తవ్యం అనే భావం ఆయన మాటల్లోని సారాంశం. ఓ సందర్భంలో ఆయన రాసిన మాటలు "సమాజం అస్తవ్యస్తంగా, న్యాయరహితంగా నిర్మింపబడివున్నదనడానికి మన ఎదుట కనిపించే ఈ దారిద్ర్యమే ప్రబలతార్కాణం. ఇప్పటి ఈ ధార్మిక సంస్థలు, వాటి కార్యకలాపాలు, కేవలం ఓ గజదొంగ అంతరాత్మ ఇప్పుడిప్పుడే కొద్ది కొద్దిగా మేల్కొంటున్న ప్రథమ చిహ్నాలు."

అరవిందుని వంటి నిజమైన ఆధ్యాత్మికుడు దానధర్మాలతో మనసును జోకొట్ట గలిగిలేడు. అలాగని హింసామార్గంలో సామ్యవాద సిద్ధాంతాన్ని బలవంతంగా నియంతృత్వ ధోరణిలో అమలు జరపడమూ ఆయనకు సమ్మతం కాదు. పాలితుల దారిద్ర్యాన్ని తొలగించి, వారికి తగిన జీవనోపాధి కల్పించడం పాలకుల ధర్మాభినివేశం నుండి పుట్టుకురావాలని ఆయన అభిప్రాయం. ఇటువంటి ధర్మదీక్ష గల నాయకుల సారథ్యంలో మన భారతదేశ స్వాతంత్ర్యం సాధించబడి, ఇలాంటి వేదాంతులు

పరిపాలకులయి వున్నట్లయితే, దేశంలోని పేదరిక నిర్మూలనానికి ఎంతటి అవిరామ కృషి జరిగి వుండేదో అనిపిస్తుంది.

'లేమి' అంటే ఏమిటో, అరవిందుడు స్వయంగా ఎరిగినవాడు. అతడి ఏడేళ్ల చిఱుత ప్రాయంలోనే మరో ఇద్దరు అన్నదమ్ములతో సహా, చదువులకని ఇంగ్లాండులో దింపి వచ్చాడు వారితండ్రి డాక్టర్ కృష్ణధన్ ఘోష్. మొదట్లో వారికవసరమైన దానికన్నా అధిక ధనం పంపించి, అన్ని సౌకర్యాలూ కల్పించాడు. కానీ ఏ కారణం చేతనో ఏమో, తగినంత డబ్బు పంపించలేక, అకస్మాత్తుగా తగ్గించేశాడు. దాంతో అన్నదమ్ములు ముగ్గురూ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు లోనవ వలసి వచ్చింది. కాని అరవిందుడు మాత్రం ఆ పరిస్థితిని నిశ్చలంగా ఎదుర్కొన్నాడు. రెండు మూడేళ్లపాటు కడుపు నిండా భోజనం కూడా ఎరుగడు. కాసిని 'సాండ్‌విచెస్, సాసేజెస్', రెండు మూడు కప్పుల 'టీ' తో రోజులు గడిపేయడం నేర్చుకున్నాడు. తగినన్ని వెచ్చదుస్తులు లేకపోయినప్పటికీ, ఆ దేశపు చలికి ఓర్చుకున్నాడు. కానీ ఈ 'లేనితనం' అనేది అతడికి బెదురునీ కలిగించలేదు, అలాంటి అనుభవం మనిషిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతుందనీ భావించలేదు. అనాడే కాదు, జీవితంలో ఏనాడూ ఆయన పేదరికాన్ని తిరస్కరించనూ లేదు, ఆదరించనూ లేదు. వ్యక్తిగతంగా దానియెడల ఉదాసీనంగా వుండేవాడు. అంత చిన్నతనంలోనే, అతడు యోగికుండే లక్షణాలను ప్రదర్శించినట్లు కనిపిస్తుంది.

అదట్లావుంచి తన లేమిని తాను పట్టించుకోకపోయినా, దేశం సుసంపన్నంగా వుండాలని, దేశప్రజలెవ్వరూ ఆకలితో బ్రతకరాదని ఆయన దృఢంగా నమ్మేవాడు. దేశదారిద్ర్యాన్ని తొలగించడానికి పారిశ్రామికీకరణకు, ఆధునీకీకరణకు ఆయన వ్యతిరేకం కానే కాదు. దేశం అన్ని విధాలా సౌభాగ్యవంతమవాలనే ఆశించాడు. ఆధునిక భౌతిక వాదాన్ని చూచి మామూలు ఆధ్యాత్మికులు లాగా ఆయన బెదిరిపోలేదు. ఒక సారి ఇలా వ్రాశాడు. "ఆధునిక భౌతికవాదం, కేవలం స్థూల శారీరక జీవనాన్ని, తత్సంబంధిత వస్తు వినియోగ సౌఖ్యాన్ని మాత్రమే సమ్మతించి దానినే అభిలషించినట్లయితే, మానవ ప్రగతి అక్కడే ఆగిపోయి వుండేది. కానీ నేటి భౌతికవాదం నూతన విజ్ఞానాన్వేషణకై అంకితమై వుంది కాబట్టి, దీనిని ఎవరూ ఆపగలిగిలేరు. ఇంద్రియజ్ఞాన హద్దులను చేరిన తదుపరి, విజ్ఞానాన్వేషణలో ఇంద్రియాల పరిమిత స్వభావం గ్రహించినప్పుడు, ఆ అన్వేషణ వేగం

ఇంద్రియాతీతమైన జ్ఞానం వైపు దూసుకు వెళ్లక తప్పదు.” అని తన దూరదృష్టిని ప్రకటించాడు. ఆధునిక పదార్థ శాస్త్రజ్ఞుల దృష్టి ఈ వైపే పయనిస్తున్నట్లు మనమీనాడు చూస్తూనే ఉన్నాం. తమకీ ప్రపంచాన్ని గురించి అంతా తెలుసన్న పంతొమ్మిదవ శతాబ్దపు మొండివాదాన్ని విడనాడి, దీని నిర్మాణ విషయంలో తెలుసుకోదగింది అపారమని నేడు అంగీకరిస్తున్నారు.

భారతజాతి పలుకారణాల వల్ల స్వాతంత్ర్యానికి పూర్వం ఒకటి రెండు దశాబ్దాల పాటు పేదరికంలో వుండిపోయినప్పటికీ ఆ పేదరికమే వాంఛనీయమని గానీ, కలిమి వర్జనీయమని గానీ అరవిందుడు భావించలేదు. ఆయన మాటల్లో చెప్పాలంటే, “గతమూడువేల ఏళ్ల భారత చరిత్రను పరిశీలించినప్పుడు, ఈదేశం అన్ని రంగాల్లోనూ ఎంతో సృజనాత్మకతను ప్రదర్శించినట్లు తెలుస్తుంది.

అటు వేదాంత సిద్ధాంతాలు, ఇటు ఖగోళ పరిశోధనలు, ఎటు చూచినా బృహత్ దేవాలయ నిర్మాణాలు, గొప్ప బౌద్ధారామాలు, ఒక వంక యోగాభ్యాస శాస్త్రనైపుణ్యం, ధర్మశాస్త్ర ప్రవచనాలు, మానసిక వైద్యశాస్త్ర పరిశోధనలు, చతుష్షష్ఠి కళల విలసన, మెసపొటోమియా, ఈజిప్ట్ దూరతీరాల వరకూ నౌకాయానం చేసి జరిపిన నాజూకు వస్త్ర విక్రయాలు, ఆధ్యాత్మికంగా, మానసికంగా వస్తూత్పత్తి రూపంలో సహా ఎంతటి అభివృద్ధిని సూచిస్తున్నది? అలసట అనేది ఎరుగక, విరామం కోరక, అన్ని రంగాల్లోనూ ఇంతటి పురోభివృద్ధిని ఆనాటి భారతీయులు ఎలా సాధించగలిగారు?

ఐశ్వర్యవంతమైన ఈ ప్రాణశక్తి, మేధాశక్తి తోడ్పాటు లేకుండా, ఈ దేశంలో పుట్టిన బౌద్ధం ఆసియా ఖండమంతటా దేశదేశాలకు ఎలా పాకింది? మనిషి సగం చచ్చిన బీద స్థితిలో, మేధను బెదిరించి నిరుత్సాహపరచిన సందర్భంలో మాత్రమే, ఆధ్యాత్మికత వెల్లి విరుస్తుందని భావించడం శుద్ధ పొరపాటు. అలా వర్ధిల్లే ఆధ్యాత్మికత రోగగ్రస్తమైనది, జ్వరపీడితమైనది, భయంకర ప్రతిఘాతాలకు లోనయ్యేది. జాతిమొత్తం సంపదతో తులతూగినప్పుడే, జాతీయుల ఆలోచన సారవంతమైనప్పుడే, ఆధ్యాత్మికత, జీవితం లోతుల్లోకీ చూడగలదు, శిఖరాగ్రాలను అందుకోనూగలదు; అప్పుడే అది మూడుపువ్వులూ ఆరుకాయలూ కాస్తుంది.”

ఈ విషయంలో అరవిందుని భావజాలం మన ప్రాచీన రుషుల ఆలోచనకు అనుగుణంగా వున్నదని గమనించవచ్చు. ఆనాటి రుషులు స్వేచ్ఛగా తమంతట

తాము 'లేమిని' వరించి, జీవితరహస్యాలను పరిశోధించడానికి అడవులకు వెళ్లి నివసించారు కానీ, రాజులకూ, ఆ రాజ్యాల్లో నివసించే ప్రజలకూ, ఇదే కర్తవ్యమని బోధించలేదు. రాజులు గానీ ప్రజలు గానీ రుజువర్తనులై ధర్మపరులై జీవించాలని ఆశించారు కానీ, అందరూ సర్వసంగ పరిత్యాగులవాలని కోరలేదు.

ఆమాటకొస్తే అరవిందుని పూర్ణయోగం ఈ రకమైన సన్యాస ధోరణిని ఏమాత్రం ప్రతిపాదించదు. ఒక సందర్భంలో ఆయన అన్నమాటలు, "ఆధ్యాత్మిక పరిపూర్ణతకు సర్వసంగపరిత్యాగం, సన్యాసం వంటివి అవసరమని కానీ, అవే ఆధ్యాత్మికతను సూచిస్తవని కానీ నేననుకోడం లేదు. సర్వకర్మలూ ఆచరిస్తూ కూడా మనిషి తన మనసునూ, పంచేంద్రియాలనూ భగవదర్పణం చేయవచ్చునని నా అభిప్రాయం. ఈ విషయంలో అహాన్ని వదలడమే ప్రధానమని గుర్తించాలి. మహాభారత గ్రంథంలోనూ, భారతీయ సంప్రదాయమంతటిలోనూ మనిషి జీవితం నుండి వైదొలగి భగవదంకితం అవడమూ చూస్తాము; ఆధ్యాత్మికత నుండి వైదొలగకుండా కర్మాచరణసాగించడమూ కనిపిస్తుంది. ఇందులో ఒకటి శ్రేష్ఠమనీ, రెండవది కూడదనీ అనడానికి ఆధారమేమీ లేదు.

ఎంతో కొంత నివృత్తి దృక్పథం లేకుండా ఏ సంస్కృతీ పరిపూర్ణతను సాధించలేదు. నివృత్తి అంటే వైరాగ్యమే కాక స్వార్థరాహిత్యం, లేక స్వార్థాన్ని జయించడం కూడా నివృత్తేననిపించుకుంటుంది.

వైరాగ్యమే పరమార్థసాధనోపకరణమని నేను భావించడం లేదు. మానవ అస్తిత్వ సమస్యలన్నిటికీ అదొక్కటే పరిష్కారమార్గమని చెప్పలేము. అయితే దీనికి పూర్తిగా వ్యతిరేకమైన పాశ్చాత్య నాగరికతా వాసితమైన విపరీత ధోరణులకంటె భారతీయ నాగరికతలోని వైపరీత్యాలే మెరుగు. ఎట్లన వైరాగ్యములో ఈ అతివ్యాప్తి దోషం వెనుక కూడా ఉన్నతమైన భావాలే చోటు చేసుకున్నాయి.

అలాగే తాపసిక అంశము ఏ కొంచెమైననూ లేనిదే, ఏదియు విశేషించి పూర్ణపరిజ్ఞానం కానేరదు. తాపసత్వమనగా మానవుడు స్వార్థరహితుడై తన్నుతాను జయించుకొని నిమ్నతర చిత్త స్పందనలనెల్ల నణచివైచి, తన స్వభావమునందు ఉన్నత స్థితుల నందుకొనుటయే. భారతీయ తాపసత్వము దుఃఖకరమైనదియో బాధాకరమైనదియో, శుష్కింప జేయునదియో, వ్యాధిగ్రస్తమైన ప్రాయశ్చిత్తమో కాదు. అది సచ్చిదానందమును చేరుటకై, ఆత్మను పరిపూర్ణముగ స్వాధీన పరచుకొనుటకై

చేయు గంభీరమైన ప్రయత్నము మాత్రమే."

దైవం యెడల సుముఖత్వానికై లోకం యెడల విముఖత్వం పెంచుకోవలసి వుంటుందనే పాత సిద్ధాంతం కాక, పంచభూతాలతో నిర్మితమైన మానవునితో సహా, వసుధపైని సమస్త భౌతిక పదార్థంలోని చైతన్యాన్ని గుర్తించి, ఈ మొత్తాన్ని దైవ స్పృహతోనింపాలని, సృష్టిలో ఈ కర్తవ్యాన్ని మానవులే నిర్వహించతగునని అరవిందుల వారి మాట. సువిశాల మానవజీవితంలో ఏ అంశాన్నీ నిర్లక్ష్యం చేయనవసరం లేదనీ, అన్ని విద్యలూ కళలూ క్రీడలూ అదరణీయాలేనని, అయితే వాటన్నిటిలోనూ ఉత్తమ లక్షణాలనే స్వీకరించి, అధమలక్షణాలను వర్జిస్తే చాలని అన్నారు.

ఆఖరికి యుద్ధమైనా ధర్మం నుండి వైదొలగనంత సేపూ, అది తప్ప మరే గతిలేదని స్పష్టంగా కనిపించినప్పుడు, వెనక్కు తగ్గే ప్రశ్న లేదని, పూర్వరుషులవలె 'ఇదంక్షాత్రం, ఇదంబ్రాహ్మం' అని ప్రతిపాదించినవాడు అరవిందయోగి.

చరిత్రగతిలో భారతదేశం మరొకదేశంపై ఏనాడూ దురాక్రమణ జరుపలేదు. శాంతి సహనాలతో జీవించే ఈ దేశవాసులకు అలాంటి ఆలోచన కూడా ఎన్నడూ కలగలేదనే సత్యం అందరూ ఎరుగున్నదే. అయినప్పటికీ ఈ దేశం మున్నెన్నో దాడులకు గురి అయింది. ఇకముందు కూడా ఈ ప్రమాదం ఉండనే ఉన్నది. అలాంటి సందర్భంలో తన దేశ సమగ్రతను కాపాడుకోడానికి తగిన ఆధునిక ఆయుధ సామాగ్రి, సైనిక బలం లేకుండా భారతదేశం ఎలా మనగలదు? ఆత్మరక్షణ, మాతృదేశ రక్షణావశ్యకత ఏర్పడ్డప్పుడు హింసాహింసల చర్చ ఎంత అసందర్భమో అరవిందుడు ఓం ప్రథమం నుండి ఎలుగెత్తి చాటుతూనే వున్నాడు. ధర్మాచరణే ధ్యేయంగా శాంతిప్రియత్వమే లక్షణంగా జీవించిన మన అవతార పురుషులందరూ ధర్మరక్షణకై, శాంతిస్థాపనకై, ఆయుధ పాణులయ్యి సంచరిస్తుండేవారనే విషయం మనం విస్మరించరాదు. అహింసా వ్రతాన్ని ఏ ప్రత్యేక వ్యక్తి, లేక వర్గమాచరించవచ్చు వర్గం ఆచరించవచ్చు అనే విషయం సరిగా అవగాహన లేకుండా ప్రతిపాదించిన కారణంగా ఆ సిద్ధాంతం, తరతరాలుగా మేలుకన్నా భారతదేశానికి కీడే చేసి వుండవచ్చుననే విషయం అరవిందుడు చాలామార్లు హెచ్చరించాడు.

ప్రేమ ఒక్కటే భగవత్ స్వరూపమనుకోరాదు అనే విషయాన్ని విశదీకరిస్తూ, "బలప్రయోగంతో కూడిన శక్తిని నిరసించరాదు. భీషణమైన రౌద్రాకారం దాల్చే

దాని లక్షణాలు కొన్నిటిని చూచి దానిని ద్వేషించనవసరం లేదు. పూర్ణస్థాయి నందుకునే ఏ పరిపక్వస్థితిలోనైనా ఓ మహావిధ్వంసకుడి లక్షణం కన్పట్టక మానదు. కానీ అంతటి శక్తివంతమైన బలపరాక్రమముల ప్రయోగం ఏనాడైనా అత్యంత కఠిన పరిస్థితినుండే ఉద్భవిస్తుంది" అంటాడు. అరవిందుని ఈ మాటలు విన్నప్పుడు మనకు నరసింహావతార ఆవశ్యకత, ఏకచక్ర పురవాసుల రక్షణకై భీముడు జరిపిన బకాసురవధ, కళ్లముందు మెదులుతై.

ఈ కారణం వల్లనే ధర్మాధర్మాల మధ్య సంఘర్షణ ప్రారంభమైనపుడు, అరవిందుడు ధర్మం పక్షం వహించి, ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో ఒక వర్గం వారిని సమర్థించడానికి వెనుకాడలేదు. ఆ యుద్ధంలో ప్రబలంగా రాక్షసతత్వమెటు వుందో, మానవ విలువలను కొద్దిగానైనా ఎవరాదరిస్తున్నారో గ్రహించి హిట్లర్ ముసోలినీ టోజోల అక్షరాజ్యకూటమికి వ్యతిరేకంగా, మిత్ర పక్షాలైన బ్రిటన్ అమెరికావంటి ప్రజాస్వామ్యదేశాలకు తన పూర్తిమద్దతును ప్రకటించాడు.

ఈ సంగ్రామంలో ఈ అక్షరాజ్యాలు గనక విజయం సాధిస్తే ప్రపంచంలో మళ్లీ ఒక వెయ్యేళ్ల పాటైనా మానవ ప్రగతి శూన్యమై పోతుందనీ, కోట్లాది జనులు బానిసత్వానికి గురిచేయబడుతారనీ, పరిపాలకుల దమననీతిని ఎదుర్కొనే శక్తులన్నీ నిర్మూలమై పోతాయనీ, తత్పర్యవసానంగా అంధకారయుగం ప్రారంభమవగలదనీ తన యోగదృష్టితో గ్రహించినందు వల్లనే, ఒకప్పుడు భారతదేశ స్వాంతత్ర్యానికై తాను ఏ బ్రిటిష్ ప్రభుత్వంపై ధ్వజమెత్తి అహర్నిశలు పోరు సలిపాడో, ఎవరి చేతుల్లోనైతే తాను అనేక కష్టాలకు గురయి, చివరకు కారాగారవాస శిక్షను అనుభవించాడో, ఆ బ్రిటిష్ వారికీ, ఆ మిత్రపక్షాలకే తన సంపూర్ణ సహకారమందిస్తూ, భారత ప్రజలనే కాక దేశదేశాల వారినీ అటే నిలబడమని విజ్ఞప్తి చేశాడు. మిత్రపక్షాలు గెలిస్తే తప్పితే, ప్రపంచ పరిణామక్రమానికి దోహదం చేసే శక్తులు బలహీనపడే ప్రమాదం వున్నదని అవలోకించి, తన తపోశక్తినంతా మిత్రపక్షాల విజయానికి, తద్వారా మానవాభ్యుదయానికి ధారపోశాడు. ఆఖరికి తన ఆశ్రమ శిష్యుల్లోనే ఒక వర్గం వారు భారతీయ బానిసత్వానికి కారణభూతులైన బ్రిటిష్ పరిపాలకులపై ఉండే ఆగ్రహం కొద్దీ, యుద్ధరంగంలో బ్రిటన్ ఓటమిని చవిచూచినప్పుడల్లా, లోలోన సంతసిస్తూ వుండడం చూచి, వారి పొరపాటును వారికి చూపిస్తూ తనని భారతీయులు అపార్థం చేసుకుంటారని గ్రహించి కూడా వారందరి అభిప్రాయానికి ఎదురీదాడు

అరవిందయోగి.

" బ్రహ్మ చైతన్యం కలిగిన వ్యక్తి, పోరుసలిపే ఇరువర్గాల మధ్య ఏదో ఒక పక్షం ఎందుకు వహించాలనేది మన వారికి అర్థం కాదు" అంటాడు శ్రీ అరవిందుడు. " చలనం లేని బ్రహ్మైక స్థితినందుకున్న వానికి ఏ పక్షమూ వహించాల్సిన అవసరం లేదనేమాట నిజమే. అప్పుడు ఈ దృశ్యజగత్తు యావత్తూ మాయగానే తోస్తుంది; అందువల్ల జగరవలసిందే జరుగుతుందని చూస్తూ కూచోవచ్చు. అప్పుడు నిన్నేదీ అంటదనే మాట నిజమే.

కానీ ఒక బ్రహ్మన్ వేరొక బ్రహ్మన్‌తో పోరు సలిపేటప్పుడు, నేను ఒకరి పక్షం వహించడానికి జంకను. బ్రహ్మైక స్థితినందుకున్న వ్యక్తి మొదట్నుంచీ ఇలా వ్యవహరిస్తున్నట్లే కనిపిస్తుంది. శ్రీకృష్ణుడు, మహాభారత యుద్ధకాలంలో, బాహాటంగానే ఒకరి పక్షంవైపు నిలబడ్డాడు. అలానే శ్రీరామచంద్రుడు తన కాలంలో తానూ అలాగే చేశాడు."

శ్రీకృష్ణ ప్రేరణ అరవిందుని జీవితంలో మనకు ప్రారంభంనుండీ దర్శనమిస్తుంది. 1908 లో తన 36వ ఏట ఆయన్ని ఓ బాంబుకేసు సందర్భంగా ఆలీపూర్ జైలులో సంవత్సరం పాటు నిర్బంధించారు. 9 అడుగుల పొడవు, 5 అడుగుల వెడల్పుగల, కిటికీలు లేని గుహలాంటి ఓ గదిలో ఒంటరిగా వుంచారు. కాలకృత్యాలకొక చిన్నగిన్నె, ఆహారస్వీకారానికి ఒక చిన్న కంచం, పడుకోడానికి రెండు ముతక కంబళ్లు తప్ప, మరేవసతులు లేకుండా చేశారు. అలా నివసిస్తున్న సమయంలో అరవిందునికి అంతకు మునుపు కలిగిన ఆధ్యాత్మికానుభూతులు కాక, అతిగాఢమైన ఒక అనుభూతికలిగింది. ఈసారి కలిగిన అనుభూతి తాత్కాలికంగా వచ్చి పోయినది కాదు. ఈ అనుభూతికాలంలో ఆయనకు ఎటుచూచినా శ్రీకృష్ణుడే కనిపించాడు. కేసు విచారించే మాజిస్ట్రేటు కృష్ణుడు, ప్రాసిక్యూటర్ కృష్ణుడు, తన జైలు వార్డెన్ కృష్ణుడు, ఆఖరికి తన జైలుగోడకూడా కృష్ణుడుగా ఆయనకు కనిపిస్తుండేది. ఆమాటకొస్తే శ్రీకృష్ణుడు కానిదంటూ ఆయనకు ఏదీ కన్పించలేదు. సర్వం వాసుదేవమయంగా తోచింది.

తనకీ కారాగార నివాసం ప్రాప్తింపజేసిన పరిస్థితులను ఆయన కొనియాడాడు. అందువల్లనే ఆలీపూర్ జైలు నివాసం అని పేర్కొనే బదులు, "ఆలీపూర్ వనవాసం, ఆలీపూర్ ఆశ్రమవాసం," అనడమే సముచితంగా వుంటుంది అన్నాడు.

జైలు ఆవరణలోనే జరిగిన కేసు విచారణలో, సుప్రసిద్ధ బారిస్టర్ చిత్తరంజన్‌దాస్ వాదిస్తూ, మన వేలూరి శివరామశాస్త్రిగారి తెనుగుమాటల్లో చెప్పాలంటే, ఇలా వాక్రుచ్చినట్లు తెలుస్తుంది. "అరవిందుడు జాతి స్వాతంత్ర్యము కావలెనని ఉద్ఘోషించిన మాట నిశ్చయం. ఇందుకు గాను శిక్షననుభవింపవలయునేని అది ఎంతదైనా అతడనుభవించును. అతడు ప్రజాప్రభుత్వాదర్శములను, స్వాతంత్ర్య సంపాదనమును వేదాంతపుటుచ్చులో పోసి చూపెను. దీర్ఘమగు నీ విచారణమంతయు చాటుననో, మాటుననో జరిగి మరపున బడిన తర్వాత... ఇతడు చనిపోయిన తర్వాత... భారతదేశ మంతటా ప్రజలు, ఇతడు తమ మహాకవి అనియు, దేశభక్తికి ప్రవక్తయనియు, భూతదయకు చెలమయనియు కీర్తింపగలరు. ఇతడి సందేశమిండియా లోపలనే గాక దేశములకావల, సముద్రములకావల ప్రతిధ్వనింప గలదు. పునః ప్రతిధ్వనింపగలదు". అటుతర్వాత కేసు అభియోగమునకు నిర్ణయింపబడిన పెద్ద మనుషులు అరవిందుని నిర్దోషిగా తీర్మానించారు.

1908 మే మాసంలో జైలుకు వెళ్లిన అరవిందుడు 1909 మే మాసంవరకూ, సుమారు ఒక సంవత్సరం నివసించి, బయటికి వచ్చాడు. ఈ ఏడాదిపాటు ఆయన గడిపిన ఆ జైలు జీవితపు కాలాన్నే తన ఆధ్యాత్మిక సాధనకు వినియోగించిన తీరు అరవిందుని మాటల్లోనే వినండి.

" జైలు శిక్ష విధింపబడక పూర్వమే చాలా కాలంగా నా అంతరాత్మయందున్న నారాయణమూర్తిని సాక్షాత్కరించుకొనవలెనని తీవ్రప్రయత్నం చేశాను. కానీ నాలో సాంసారిక వాసనలు సహస్రములుగా నుండుటవల్ల అది సంభవించలేదు. చిట్టచివరకు సర్వమంగళమయుడైన శ్రీహరి ఆ ప్రతికూల శక్తులనన్నిటిని ఒక్క దెబ్బతో హతమార్చడానికి ' కారాగారమే నీయోగాశ్రమమవుగాక' అన్నట్లు అతడే స్వయంగా బంధుమిత్రగురురూపాన, ఆ కుటీరములో నాతోపాటు ఉండెను.

నా జీవితంలో ఇట్టి ఆశ్చర్యకరమైన విపరీతములు సంభవించడం తరచూ చూస్తుండేవాణ్ణి. అదట్లా వుంచి, నా శ్రేయోభిలాషులకన్నా నా విరోధులే నాకెక్కువ మేలు చేసేవారనిపిస్తుంది. ఇట్టి స్థితిలో నేను ఎవర్ని విరోధులని ఎంచగలను? వారు నాకు అపకారము చేయాలనుకున్నప్పటికీ అది ఉపకారమే అవుతున్నది. బ్రిటిష్ ప్రభుత్వం యొక్క ఆగ్రహదృష్టి ఫలితంగా నాకు దైవకృప లభించింది. కారాగార వాసం కష్టం కాదని నేచెప్పను గానీ, అయినప్పటికీ అందులో అధికభాగము నేను

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Divyanubhavamurthulu

* * *